తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
3 జూలై 2025
పేజీలు : 08
Follow :

## పాఠశాల వంటగది మరమ్మత్తుల

# నిర్మాణానికి సహకారం

- వంట గదికి పైకప్పు లేక ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు
- మరమ్మత్తులు చేయడానికి ముందుకు వచ్చిన దాత శ్రీకాంత్



**తలకొండపల్లి జూలై02(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో వంటగది శిథిలావస్థలో ఉండడం వలన విద్యార్థులకు,మధ్యాహ్నం భోజన నిర్వహకులకు వంట చేయడానికి వర్ష కాలంలో నానా తంటాలు పడుతున్నారు.ఇట్టి పరిస్థితిని చూసి చలించిన తలకొండపల్లి మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ పాఠశాల వంటగది పరిస్థితిని,భోజన నిర్వాహకుల ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.వంటగది దుస్థితిని సోషల్ మీడియాలో చూసిన ఎస్ఎంసి మాజీ చైర్మన్ తలకొండపల్లి శ్రీకాంత్ స్పందించి, మండల విద్యాధికారి చాంప్లా నాయక్‌తో కలిసి వంటగది పరిస్థితిని పరిశీలించారు. తన సొంత నిధులతో వంటగదికి పైకప్పు నిర్మించడంతోపాటు మరమ్మతులు పూర్తి చేస్తానని చెప్పారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి చాంప్లా నాయక్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్నం భోజన నిర్వాహకుల ఇబ్బందులను గమనించి,సహృదయంతో పాఠశాల వంటగదికి మరమ్మత్తులు చేయడానికి ముందుకు వచ్చిన శ్రీకాంత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్, ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, ఉపాధ్యాయులు, ఎమ్మార్పీ బృందం, శ్రీశైలం, విజయ్, శేఖర్, భోజన నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.



## ఎల్బీనగర్ స్టేడియంలో ఈ నెల 4వ తేదీన జరిగే

# సభను విజయవంతం చేయాలి

### టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ బొంతు రామ్మోహన్

చేవెళ్ల,జూలై 02 (జనంసాక్షి) ఎల్బీ స్టేడియంలో నాలుగో తేదీన నిర్వహిస్తున్న కాంగ్రెస్ సభకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చేవెళ్ల పార్లమెంటు ఇన్చార్జి బొంతు రామ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పద్మావతి కన్వెన్షన్ హాల్లో సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు పార్లమెంటు ఇంచార్జ్ బొంతు రామ్మోహన్, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 4 వ తేదీన హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ కార్యక్రమానికి ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కమిటీల సభ్యులు ముఖ్య నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, చేవెళ్ల, ముడిమ్యాల్, సురంగల్–మొయినాబాద్ పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గొనే ప్రతాప్ రెడ్డి, చంద్రా రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బందారు ఆగిరెడ్డి, పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, చేవెళ్ల, షాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడ్డమీది పెంటయ్య, పీసరి సురేందర్ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.







# బొంరాస్ పేట మండలంలో బురదమయమైన గ్రామీణ రోడ్లు

**బొంరాస్ పేట, జులై 2( జనం సాక్షి):** మండల పరిధిలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు కురవడంతో బొంరాస్ పేట నుండి మదనపల్లి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కల్వర్టు దగ్గర పక్క నుంచి వేసిన తాత్కాలిక రోడ్డు బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. మదనపల్లి నుండి మడల కేంద్రానికి నిత్యము పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు బస్సు రాకపోవడంతో ఇబ్బందులు పడుతూ ప్రవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంద ని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారు లు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.




# డిప్యూటీ మేయర్‌ను కలిసిన వినయ్ కుమార్

**హైదరాబాద్ :** తార్నాక డివిజన్ జల మండలి అసిస్టెంట్ ఇంజినీర్‌గా వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. తార్నాక డివిజన్ పరిధిలోని జలమండలి సంబంధిత సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులపై దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచిస్తూ వినయ్ కుమార్ కి అభినందనలు తెలియజేశారు.

# ఏఐ బడ్స్‌ను విడుదల చేసిన మివి

**హైదరాబాద్, జూలై 02 (జనంసాక్షి) :** భారతీయ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి, ప్రపంచ సాంకేతికతలో ఒక పురోగతిని ప్రకటిస్తూ – మివి ఏఐ బడ్స్‌ను విడుదల చేసింది. ఇది భావోద్వేగపరంగా తెలివైన ఏఐ ప్లాట్‌ఫామ్‌తో లీనమయ్యే ఆడియోను మిళితం చేస్తోంది.



పూర్తిగా భారతదేశంలో రూపొందించబడిన, అభివృద్ధి చేయబడిన ఏఐ బడ్స్ స్క్రీన్–రహిత, సహజ సంభాషణ అనుభవాన్ని అందించటమే కాదు, వినియోగదారులు సాంకేతికతతో సంభాషించే విధానాన్ని కూడా పునర్నిర్వచిస్తోంది. సాంప్రదాయ ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల మాదిరిగా కాకుండా, మివి ఏఐ మానవ సహచరుడిలా భావించేలా రూపొందించబడింది. జ్ఞాపకశక్తి, సందర్భ–అవగాహన, వ్యక్తిగతీకరించిన సంభాషణల పునాదిపై నిర్మించబడిన మివి ఏఐ ప్రతి సంభాషణతో అభివృద్ధి చెందుతుంది. మివి సహ వ్యవస్థాపకులు, సిఎంఓ మిధుల దేవభక్తుని మాట్లాడుతూ "మివి ఏఐతో, మేము కేవలం ఒక ఉత్పత్తిని ప్రారంభించడం లేదు. మానవ–ఏఐ సంభాషణ తదుపరి యుగాన్ని మేము నిర్వచిస్తున్నాము. ఇది భారతదేశం ఏఐ క్షణం. ప్రపంచం కోసం భారతదేశం నిర్మించిన ప్రపంచ స్థాయి ఆవిష్కరణ. మా ఏఐ బడ్స్ కేవలం తెలివైనవి కాదు. అవి సహజమైనవి, సున్నితమైనవి మరియు మానవ తరహాలో ఉంటాయి. ఇది ఒక ఉత్పత్తి కంటే ఎక్కువబీ ఇది కనెక్ట్ అవ్వడానికి ఒక కొత్త మార్గానికి నాంది. ఈ విప్లవానికి నాయకత్వం వహించడం మాకు సంతోషంగా వుంది" అని అన్నారు. ఆమె మరింతగా చెబుతూ "జాతీయ స్థాయిలో ఏఐ అభివృద్ధికి రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కట్టుబడిన మివి ఆవిష్కరణ, భారతదేశాన్ని ప్రపంచ ఏఐ రేసులో సరైన ఆటగాడిగా నిలబెట్టింది" అని అన్నారు.

## ఆర్టీసీ బస్సులు ప్రారంభించాలని

## ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను కలిసిన ఆర్డబ్ల్యూఏ సభ్యులు



**రాజేంద్రనగర్, జులై 2 (జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ నుండి అల్కాపూర్ టౌన్షిప్ మీదుగా పలు ప్రాంతాలలో బస్సులు ప్రారంభించాలని గచ్చిబౌలిలోని ఆర్టీసీ కార్యాలయం లోని ఆర్టీసీ ఎండి. సజ్జనార్కు ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూఏ సమాఖ్య సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీలో దిన దినాన విస్తరిస్తున్న జనాభాకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మా విజ్ఞప్తితో మణికొండ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి, రాయదుర్గం మెట్రో స్టేషన్ కూకట్పల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లకు కొత్త సర్వీసులు, నూతన ట్రిప్పులు ప్రారంభించాలని ఎండి సజ్జనార్ కు వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ కార్యక్రమంలో తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షుడు పి. అవినాష్ ఆర్డబ్ల్యూఏ సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



**హైదరాబాద్, జూలై 02 (జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్ రామచంద్ర రావుని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శాలువాతో బిజెపి ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు, బిజెపి కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల గోవర్ధన్, గోల్కొండ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డిజ్వసింగ్, శివ యాదవ్, కార్వాన్ అసెంబ్లీ కో కన్వీనర్ గాండ్ల నిరంజన్ బాబు, ఓబిసి మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నూతన అధ్యక్షులు ఎం రామచంద్ర రావుకి అభినందనలు తెలిపారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మీడియాపై చర్యలు తీసుకోవాలి

### సిగ్నల్ టీవీ యాజమాన్యంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి జూలై 02(జనంసాక్షి):** కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సిగ్నల్ టీవీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తూ,నియోజకవర్గం లో అభివృద్ధిని గుర్తించకుండా సిగ్నల్ టీవీ యాజమాన్యం ఆరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకుల ఉచ్చులో పడి,అసత్య ఆరోపణలు చేసిన సిగ్నల్ టీవీ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య, నాయకులు డేవిడ్, బోల్లయాదగిరి, హరి మోహన్ రెడ్డి, కృష్ణ, రేణు రెడ్డి, రవీందర్ యాదవ్, తుమ్మ నరసింహ, అంజయ్య, గణేష్, శేఖర్, నరసింహా, మచ్చేందర్ వెంకటేష్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర కమిటీ ఎన్నిక

- నూతన తెలంగాణ మున్నూరు కాపు అధ్యక్షుడు, కార్యనిర్వాక అధ్యక్షుడికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సన్మానం



**రాజేంద్రనగర్, జూలై 2 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన మున్నూరు కాపు రాష్ట్ర కమిటీ ఎన్నికలలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు పుట్టాం పురుషోత్తం ని, నూతన మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులుగా ఎన్నికైన బుక్క వేణుగోపాల్‌ని రాష్ట్ర కార్యదర్శి పెద్ది పెంటయ్యలను శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తిన్మార్ మల్లన్న, మాజీ ఏమ్మెల్సీ వి.హెచ్ హనుమంత్ రావు మున్నూరు కాపు కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం బుక్క వేణుగోపాల్ గారు మాట్లాడుతూ త్వరలో మున్నూరు కాపులందరితో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని మునురుకాపులకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో సమూచిత కల్పించేల వత్తిడి తెస్తామని తెలిపారు.




## ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన పరిగి తహసిల్దార్‌ను సస్పెండ్ చేయాలి

### దుద్యాలలో ప్రజాసంఘాల నిరసన

బొంరాస్ పేట,దుద్యాల,జూలై 2( జనం సాక్షి): పరిగి తహసిల్దార్ ఆనందరావు ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి మట్టి వ్యాపారస్తులతో కుమ్మక్కయి రాత్రి పగలు తేడా లేకుండా మట్టి వ్యాపారం చేస్తున్నాడని ఆయనను తక్షణమే ప్రభుత్వం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దుద్యాల మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి



**బొంరాస్ పేట,జూలై 2( జనం సాక్షి):** మండల పరిధిలోని ఎన్నేపల్లి గ్రామానికి చెందిన గొల్ల మల్లప్ప పాడి గేదే పొలంలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది.రూ.1.50 లక్షలు వరకు ఉంటుందని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు మల్లయ్య కోరాడు.

## పొదుపు సంఘంలో ఉన్న ప్రతి మహిళను అక్షరాస్యులుగా మార్చాలి

### ఎంఈఓ హరిలాల్,ఎంపీఎం సాయన్న



**బొంరాస్ పేట,జులై 2(జనం సాక్షి):** నిరక్షరాస్యత కలిగిన మహిళలను అక్షరాస్యులుగా మార్చడానికి ప్రభుత్వం ఉల్లాస కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని మండల విద్యాధికారి హరిలాల్, ఏపీఎం సాయన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీలు,వివోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పొదుపు సంఘంలో ఉన్న ప్రతి మహిళ అక్షరాస్యరాస్యులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ వారికి అవగాహన కల్పించి విజయవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

# 4న నగరానికి ఖర్గె రాక సందర్భంగా

- కార్పొరేటర్లు, డివిజన్ కోఆర్డినేటర్లు ,డివిజన్ అధ్యక్షులతో సన్నాహక సమావేశం
- హాజరైన పరమేశ్వర్‌రెడ్డి, కో ఆర్డినేటర్లు

**ఉప్పల్ జూలై 02 (జనంసాక్షి):** జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గె ఈనెల 4న నగరానికి రాను న్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో నిర్వహించిన సన్నాహక సమావేశం బుధవారం జరిగింది.జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,కో ఆర్డినేటర్లు గజ్జల కాంతం ,శశికళ యాదవ్ ,మిథున్ రెడ్డి హాజరై మాట్లాడారు. వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గె ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నట్లుగా తెలిపారు. అనంతరం జరిగే బహి రంగ సభలోను ఖర్గె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతారన్నారు. జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్నట్లుగా చెప్పారు.గ్రామ,వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవం తానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, చెర్ల పల్లి,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,రజిత పరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి ,



ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్,రఫీక్ ,విజయ్,శ్రీకాంత్ గౌడ్,కోలేపాక అంజన్న,కాప్రా సాయి గౌడ్,కాశెట్టి ప్రసాద్,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, నాగ శేషు,ఉప్పల్ యూత్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్,మరియు కోఆర్డినేటర్లు సీత రామ్ రెడ్డి ,రాజేందర్ ,సింగి రెడ్డి ధన్వాల్ రెడ్డి,అంజి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్, ప్రకాష్ రెడ్డి,రఘుపతి రెడ్డి ,రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో పుస్తకాల దందా

- ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్




**యాచారం, జూలై 2 (జనంసాక్షి):** యాచారం మండల కేం ద్రంలో ఉన్న పుడమి స్కూల్ పుస్తకాల దందను అరికట్టాలని స్కూలు ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగి ంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యాచారం మండలం కార్యద ర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ పూడమి స్కూ ల్లో నిబంధనలు విరుద్ధంగా నోట్ పుస్తకాలు,టెక్స్ట్ బుక్స్, యూ నిఫాంలు పాఠశాలల్లోనే విక్రయిస్తున్నారని అన్నారు. యాచా రం ఎంఈఓ పాండురంగారెడ్డి సమాచారం ఇచ్చిన రాకుండా నిర్లక్ష్యం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బుక్స్ అమ్ముతున్న విద్యాసంస్థల పైనచర్య తీసుకొని గుర్తింపురద్దు చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## నూతన ఎంపీడీవోకు ఘన సన్మానం



**యాచారం, జూలై 2(జనంసాక్షి):** యాచారం మండలం నూతన ఎంపీడీవోగా రాధా రాణి బాధ్యతలు తీసుకున్న సంద ర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు తిరుమ లేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడు తూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిం చాలని , ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథ కాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడా లని ఎంపీడీవోను కోరారు.

## రామంతపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు



**ఉప్పల్ జూలై 02 (జనంసాక్షి):** రామంతపూర్ డివిజన్లో అభి వృద్ధి పనులలో భాగంగా ఈరోజు ఎడిఆర్‌యం హాస్పిటల్ నుండి కార్డినల్ గ్రేసెస్ స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన ఎమ్మెల్యే బండారి. ఈ కార్యక్రమ లో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొ న్నారు.ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, డివిజన్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ రోజు ప్రారంభమైన ఈ రోడ్డుకు రూ.1 కోటి 30 లక్షల రూపాయ ల వ్యయంతో శంకుస్థాపన చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట్ , జూలై 2 (జనంసాక్షి)** : మండల పరిధిలోని బైర్ఖాన్ పల్లి గ్రామానికి చెందిన జి.రాములమ్మ మృతి చెందింది. విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలు సు కున్న మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ 5 వేల , గ్రామ బీఆర్ఎస్ పార్టీ తరపున 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరిరావు, వెంకటేష్ యాదవ్,కృష్ణయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్ , జూలై 2 (జనంసాక్షి) :** ము ఖ్యమంత్రి సహాయనిధి ప్రైవేటు ఆసుపత్రు ల్లో చికిత్స పొందుతున్న పేదల పాలిట వర మని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గుండు చెన్నకేశ వులు అనారోగ్యం పాలై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా డు. చెన్నకేశవులు కు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపా యల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓసిని ఎమ్మెల్యే బాధిత కు టుంబసభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్‌లకు కృత జ్ఞతలు తెలిపారు.

## అసంపూర్తిగా వంతెన పనులు


- మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు..



**షాబాద్, జూలై 02(జనంసాక్షి):** మండల పరిధిలోని చర్లగూడ వం తెనపనులు మూడు సంవ త్సరాలు గడుస్తున్న పనులు పూ ర్తి కాక పోవడానికి గల కారణా లు ఏమిటి అని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. బు ధవారం వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం హయంలో 20 22 సంవ త్సరంలో 9 కోట్ల వ్యాయం తో మంజూరైన అభివృద్ధి పనులు ఇప్ప టివరకు ప్రజలకు అందుబాటులో లేవని అన్నారు. ఆస్పల్లి గూడ గేటు నుండి బీటీ రోడ్డు, చర్లగూడ నుండి కేశవ గూడ చౌరస్తా వరకు, అలాగే చర్లగూడ వంతెన పనులలో జాప్యం ఏమిటో తెలియకున్నది అన్నారు. ప్రతినిత్యం విద్యార్థులు, యువ కులు, గ్రామస్తులు వాళ్ళ అవసరాల నిత్యం మండల కేంద్రానికి రాకపోకలు నిర్వహిస్తుండే ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తుతు న్నాయని పేర్కొన్నారు. వెంటనే తగు సంబంధిత అధికారులు చొరవతో పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయండి

- ఎంపీడీఓ ని కోరిన పగడాల శ్రీశైలం



**యాచారం జూలై 2 (జనంసాక్షి):** యాచా రం మండలం తక్కళ్ల పల్లి గ్రామంలో అర్హులై, ఇల్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ ,ఇండ్ల నిర్మాణంలో కొల తలు సాకుతో బిల్లు ఇవ్వ నికి తక్షణమే బిల్లులు ఇవ్వాలని యాచారం ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన తక్కళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం. కొలతలు అనేవి ప్రభుత్వం మొదట్లో సరైన అవగా హనా కల్పిం చని కారణంగే లబిదారులు కట్టుకున్నారు.. కావునకి తక్షణమే బిల్లు ఇవ్వాలని ఎంపీడీవోను కోరారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జూలై 2 (జనంసాక్షి) :** కుత్బుల్లా పూర్ నియోజకవర్గం దూలపల్లి ప్రాథమిక వ్యవ సాయ సహకార కేంద్రం పాలక మండలి సభ్యుల ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభినందిం చారు. దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ కేంద్రానికి ఐ ఎస్ ఓ, హెచ్‌వైఎం సర్టిఫికెట్లను అందుకున్న సందర్భ ంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడు తూ దూలపల్లి లోని ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం గత ఐదు సంవత్సరాలుగా ప్రజాప్ర యోజనాలకే కట్టుబడింది అన్నారు. ఉత్తమ సేవ లను అందించి నిరంతరంగా ప్రజల మధ్యన నిలి చిందని కొనియాడారు. ఐఎస్ఓ 9001 ,2015, హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికెట్లు అందుకోవ డం గర్వకారణంగా ఉందన్నారు. 1960లో స్థాపి ంచబడిన బ్యాంకు గత ఐదు సంవత్సరాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందడం శుభ పరిణా మంతున్నారు. 2019లో 24.85 కోట్ల డిపాజిట్లు ఉండగా ప్రస్తుతం ఒక కోటి 25 లక్షల రూపా యలకు డిపాజిట్లు పెరగడం అభినందనీయమని తెలిపారు. రానున్న రోజులలో దూలపల్లి ప్రాథమి క వ్యవసాయ సహకార సంఘం మరింత అభివృ ద్ధి చెంది ప్రజలకు సేవలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సం ఘం అధ్యక్షుడు నరేంద్ర రాజు, వైస్ చైర్మన్ రవీం దర్ రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ మధుసూదన్, పి మల్లేష్, జి కృష్ణయాదవ్, ఏం మధుసూదన్ రావు, ఏ సత్యనా మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటనను విజయవంతం చేద్దాం



**కుత్బుల్లాపూర్ జూన్ 2 (జనంసాక్షి) :** జూలై 4వ తేదీన లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామస్థాయి, డివిజన్ అధ్యక్షుల సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కోలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్స్ శశికళ యాదవ రెడ్డి, గజ్జల కాంతం, మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూడా శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే సమావే శాన్ని విజయవంతం చేయాలని నాయ కులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమా వేశం యొక్క ముఖ్య ఉద్దేశం నాయకులకు , కార్య కర్త లకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు ,యువజన కాంగ్రెస్ నాయకులు ,మ హిళా నాయకులు, ఐఎన్టీయూసీ ,నాయకులు ఎన్ఎస్‌యుఐ ,నాయకులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యుని కలిసిన నూతన

- తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు



**రాజేంద్రనగర్,జూలై2(జనంసాక్షి):** మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులుగా గెలుపొందిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ కార్యవర్గం సభ్యులతో కలిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహా దారులు కె. కేశవ రావు ను హైదరాబాద్ మహా నగరపాలక మేయర్ గద్వాల విజయలక్ష్మి లను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేశవా రావు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఎన్నికల ద్వారా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి లను ఎన్నుకోవడం శుభపరిణామం అని అంటూ ఎన్నకైన వారిని అభినందించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు సర్దార్ పటేల్ , పూరుషోత్తం రావు పటేల్ తో పాటు ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్ కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, కార్యనిర్వాహణ అధ్యక్షులు బుక్క వేణు గోపాల్, పటేల్ నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసదేవుల వెంకట నర్సయ్య, పటేల్ ప్రధాన కార్యదర్శి నేతి వెంకటేశ్వర్లు పటేల్ మిర్యాల గూడా కోఆర్డినేటర్ పందిరి వేణు పటేల్, అంబర్ పేట కోఆర్డినేటర్ ఉప్పు సత్య నారాయణ పటేల్, చొప్పరి శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు.


## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు
- నజ్దిక్ సింగారం గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభం




**యాచారం, జూలై 2 (జనంసాక్షి):** గ్రామాలు సీసీ కెమెరాల ఏర్పాటుతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుందని ఇబ్రహీంపట్నం కెసిపి కెవిపి రాజు అన్నారు. యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామంలో సిసి కెమెరాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సిసి కెమెరాల వల్ల దొంగతనాలు,అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారిని తొందరగ గుర్తించే అవకాశం ఉంటుందని తద్వారా నేరాలు తగ్గుతాయని వారు అన్నారు.గ్రామంలో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజ హిత కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు. గ్రామానికి చెందిన ఆదిరెడ్డి హరీష్ రెడ్డి,హర్షద్ సహకారంతో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నందీశ్వర్ రెడ్డి ,గ్రామ మాజీ సర్పంచ్ వన్నవాడ అరుణ పాండురంగా రెడ్డి ,చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు వన్నవాడ రవీందర్ రెడ్డి , యువ నాయకులు కదారి శ్రీశైలం , ఆనంద్ శర్మ , రాఘవేందర్ రెడ్డి ,శివ , ప్రకాష్ , మాధవ్ , చంద్రకాంత్ ,గ్రామ యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లోకి వర్షం నీరు



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి):** చిన్నపాటి వర్షానికి అంగన్వాడి కేంద్రం అతలాకుతలం అయింది. గుడ్లు బియ్యం వంటసామాన్లు తడిసి ముద్దయినాయని అంగన్వాడీ టీచర్ పేర్కొన్నారు. గర్భిణి బాలింతలు, చిన్నారులు, వచ్చి కూర్చోవడానికి ఇబ్బందిగా మారిందని చెప్పారు. అంగన్వాడి సెంటర్ పైకప్పు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని చెప్పారు. వర్షపు నీరు మొత్తం సెంటర్లోకి వస్తున్నాయని అన్నారు.

### గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్

# వేతనాలను చెల్లించాలని వినతిపత్రం అందజేత



**బొంరాస్ పేట,జూలై 2(జనంసాక్షి):** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించి మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో వెంకన్ గౌడ్,ఎంపీవో రవి నాయక్ కు వినతిపత్రం అందజేశారు.మూడు నెలలకు సంబంధించి పెండింగ్ వేతనాలను విడుదల చేసి,గ్రీన్ చాలెంజ్ ద్వారా నేరుగా సిబ్బంది ఖాతాలో వేతనాలు జమ అయ్యేటట్లు చూడాలని,జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని,ప్రతి సిబ్బందికి ఐడి కార్డులు అందజేయాలని,కారోబార్ గా పనిచేస్తున్న వారిని అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి గా గుర్తించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది నర్సింలు,అనురాధ,సుధాకర్,తిరుపతయ్య,నర్సింలు,శంకర్,రుక్యానాయక్, యాదయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు. గత ఐదు సం వత్సరాల నుండి గ్రామపంచాయతీలో పని చేస్తున్న తమకు ఇప్పటివరకు ఐడి కార్డులు లేవని ఇప్పటికై నా ఐడి కార్డులు ప్రభుత్వం తరపున మంజూరు చేసి ఇవ్వాలి.

**- నర్సింలు బురాన్ పూర్**

పేద కుటుంబానికి చెందిన నాకు గ్రామపంచాయతీ నుండి వచ్చే జీతంతోనే కాలం వెళ్లదీస్తున్నానని, మూడు నెలల నుండి పెండింగ్లో ఉండడం వలన కుటుంబ పోషణ మారింది.ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా వేతనాలు చెల్లించాలి.

# మహిళా సాధికారతతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- పిఎసి చైర్మన్ అరికపూడి



**శేరిలింగంపల్లి, జూలై 02 (జనంసాక్షి) :** మహిళా సాధికారతతోనే సమాజమైనా, రాష్ట్రమైన సమగ్రాభివృద్ధిని సాధిస్తుందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి నల్లగండ్లలో ఇందిరా మహిళాశక్తి కుట్టు కేంద్రంను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా స్వంత డబ్బులతో కుట్టు శిక్షణా కేంద్రానికి ఐదు కుట్టుమిషన్లను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో నల్లగండ్ల-1 మహిళా సమైక్య అధ్యక్షురాలు వీణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ శక్తి కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళాశక్తి కుట్టు కేంద్రంను ప్రారంభించుకోవడం శుభపరిణామం అని, తనవంతు సహాయంగా స్వంత ఖర్చుతో ఐదు కుట్టుమిషన్లను అందచేయడం తృప్తినిచ్చిందన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది కుటుంబ ఆర్థిక అభివృద్ధితో పాటు సమాజానికి సైతం చేయుతన అందించాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళ శక్తి పథకం అని, ఈ చక్కటి అవకాశంను సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల మహిళా సోదరీమణులు ఆర్థికంగా ఎదగాలని కాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగఢ సత్యనారాయణ, ఎండి ఇబ్రహిం, విషవర్ధన్ రెడ్డి, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్, కాజా, లక్ష్మణ్, యుసిడి సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలి

- రామావత్ సక్రు నాయక్



**హయత్ నగర్, జూలై 2 (జనంసాక్షి):** కొత్తూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్ కొత్తూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎన్ బాలాజీ ని కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికు లకు కనీస వేతనాల చట్టం ప్రకారం 25,0000 వేల రూపాయలు ఇవ్వాలి, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులు ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పని చేసే తరువాత గంట సమయం విరామం తర్వాత సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు పనిచేస్తు న్నారు. పొద్దున 5 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పని ముగి ంచుకొని ఇంటికి వెళ్లే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పనిచేస్తు న్న కార్మికులకు ఇచ్చే కిట్లు, సబ్బులు, షాంపులు, నూనెలు, చీపురులు, చెప్పులు, బూట్లు, సాక్సులు, బట్టలు, బ్లౌజులు మాస్కులు, కుట్టుకుళ్ళు ఇవ్వాలని వారు అన్నారు. గత సంవత్సరం నుంచి ఇవ్వడం లేదు కార్మికులకు వారంతరపు సెల వులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కార్మిక సంఘం కొత్తూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు జి సంజీవ్ కుమార్, కే జంగయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఈ రోజా, దేవమ్మ, అంజమ్మ, మంజుల, ప్రసాదు, రాము, నరసింహ, పాల్గొన్నారు.

### జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక

## సమ్మెలో ఆశాల భాగస్వామ్యం

**- మల్లాపూర్ యూపీఎచ్ సిలో సమ్మె నోటీసు అందజేసిన ఆశాలు**



**నాచారం(జనంసాక్షి) :** జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మల్లాపూర్ యూపీఎచ్ సి పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు పాల్గొనబోతున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో సమ్మె నోటీసును మల్లాపూర్ మెడికల్ ఆఫీ సర్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు అందజేశారు. ఈ సం దర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)నాయకురాలు లత మాట్లా డుతూ.. శతాబ్దాలుగా కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కా ర్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం, వాటి స్థానంలో యజమా నులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం ఆందోళన కరం అని అన్నారు. ఈ కోడ్‌లు అమలైతే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టమ వుతుందని, కార్మికుల ఐక్యత శక్తిని దెబ్బతీయడానికి, అలాగే ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిం చారు. దేశంలోని పరిస్థితులపై సమీక్ష తర్వాత, వివిధ కార్మిక సంఘాలు, స్వతంత్ర సమాఖ్యలు, అసోసియేషన్లు కలిసి జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. మండల కేంద్రంలో జరగబోయే నిరస న ప్రదర్శనలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమ్మె నోటీసు అందజేసిన సందర్భంగా మల్లాపూర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.